క్లుప్తంగా

కంటి వెలుగు కళ్లద్దాల పంపిణీ



జక్రాన్‌పల్లి: కంటి వెలుగులో భాగంగా కంటి సమస్యలున్న వారికి కళ్లద్దాలను మాజీ ఎంపీపీ దీకొండ హరిత గురువారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గంగు, ఉప సర్పంచ్ అజయ్, ఆర్‌ఎస్‌ఎస్ మండల అధ్యక్షుడు దీకొండ శ్రీనివాస్, బీఆర్‌ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

అడ్వొకేట్ క్లర్క్స్‌కు పోస్టల్ బీమా సౌకర్యం



నిజామాబాద్ లీగల్: నిజామాబాద్ అడ్వొకేట్ క్లర్క్స్ అసోసియేషన్ సభ్యులకు సీనియర్ న్యాయవాది, తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు మంథని రాజేందర్ రెడ్డి పోస్టల్ బీమా సౌకర్యం కల్పించారు. గురువారం జిల్లా కోర్టులో రాజేందర్‌రెడ్డి 43 మంది సభ్యులకు పోస్టల్ ఖాతాలకు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రమాదవశాత్తు ఎలాంటి ఘటన జరిగినా రూ.10 లక్షల బీమా సౌకర్యం ఉంటుందన్నారు. అర్సపల్లి దగ్గర గతంలో జరిగిన ఆటో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన, గాయపడిన వారికి పోస్టల్ బీమానే పెద్దదిక్కుగా నిలిచిదన్నారు. కార్యక్రమంలో నిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దేవదాసు, ప్రధాన కార్యదర్శి భాగి చరణ్‌లు పాల్గొన్నారు.

నూతన స్తంభాలు ఏర్పాటు



నిజామాబాద్‌నాగారం: నగరంలోని గోల్‌హనుమాన్, సిర్నాపల్లి గడి ప్రాంతంలో నూతన స్తంభాలు ఏర్పాటు చేశారు. గురువారం విద్యుత్ శాఖ ఎస్ఈ రవీందర్ ఆదేశాల మేరకు పనులు చేపట్టారు. పర్యావరణ వేత్త, వైద్యుడు డాక్టర్ సుధీర్‌సింగ్ విద్యుత్ స్తంభాలు, వైర్లు ప్రమాదకరంగా ఉన్నాయని ఎస్ఈకి ఈ నెల 16న విన్నవించారు. దీంతో వారం రోజుల వ్యవధిలో పనులు చేపట్టారు. పనులు చేయడంపై డాక్టర్ సుధీర్‌సింగ్, కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు.

ఉపా' చట్టాన్ని శాశ్వతంగా రద్దు చేయాలి



మోపాల్(నిజామాబాద్‌రూరల్): తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన మేధావులు, ప్రొఫెసర్లపై రాజద్రోహం కేసులు నమోదు చేయడం సిగ్గుచేటని, వెంటనే 'ఉపా' చట్టాన్ని శాశ్వతంగా రద్దు చేయాలని ప్రజాపంథా జిల్లా నాయకుడు చంద్రవు సాయాగౌడ్, మండల కార్యదర్శి దండు గంగమల్లు డిమాండ్ చేశారు. గురువారం ఈ మేరకు మండల కేంద్రంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దిష్టిబొమ్మలను దహనం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రశ్నించే గొంతులను ప్రభుత్వాలు నొక్కేస్తున్నాయని, జిల్లా నుంచి వాల్గోట్ రవీందర్ పేరు నమోదు చేయడం సరికాదన్నారు. ప్రొఫెసర్ హరగోపాల్ తోపాటు 152 మంది మేధావులపై పెట్టిన ఉపా కేసులు వెంటనే ఎత్తేయాలన్నారు. నాయకులు మంగల్‌పాట్ నారాయణ, చిన్న గంగమల్లు, దండు మహేష్ పాల్గొన్నారు.

వర్ధంతి సభ పోస్టర్ల ఆవిష్కరణ

ఖలీల్‌వాడి: సీపీఐఎంఎల్ ప్రజాపంథా తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి డీవీ కృష్ణ ప్రథమ వర్ధంతి సభ పోస్టర్లను పార్టీ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం ఆవిష్కరించారు. ప్రజాపంథా డివిజన్ కార్యదర్శి వెంకన్న మాట్లాడుతూ.. వర్ధంతి సభ 26న హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగుతుందన్నారు. ఆయన దళితుల కోసం అనేక పోరాటాలు నిర్మించారని కొనియాడారు. డివిజన్ సహాయ కార్యదర్శి సాయగౌడ్, నగర కార్యదర్శి సుధాకర్, జిల్లా ప్రధాన కార్యదర్శులు సంధ్యారాణి, కర్క గణేశ్, జిల్లా నాయకులు కిరణ్, మురళి, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

ధర్పల్లిలో

ధర్పల్లి: డీవీ కృష్ణ ప్రథమ వర్ధంతిని ఈ నెల 26వ తేదీన హైదరాబాద్‌లో నిర్వహించనున్నట్లు ప్రజాపంథా నేత రమేష్ గురువారం తెలిపారు. ధర్పల్లిలో సభ పోస్టర్లను ఆవిష్కరించారు. నాయకులు బాబన్న, సాయిరెడ్డి, లక్ష్మి, జమున, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

అమరవీరుల సంస్మరణ, నివాళి



నిజామాబాద్ రూరల్ మండల కార్యాలయంలో మౌనం పాటిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు



ధర్పల్లిలో..



ఇందల్వాయిలో ..

సాక్షి నెట్‌వర్క్ :తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం అమరవీరుల సంస్మరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలుచోట్ల అమరవీరుల స్తూపం చిత్రపటాలు ఏర్పాటు చేసి అమరవీరులకు నివాళులర్పించారు. కాసేపు మౌనం పాటించారు. అమరువీరుల సంతాప తీర్మాన్ని చదివి వినిపించారు. వారు రాష్ట్ర ఏర్పాటుకు చేసిన ప్రాణ త్యాగాన్ని స్మరించుకున్నారు.



సిరికొండలో.. ఎంపీపీ సంగీత తదితరులు



జక్రాన్‌పల్లిలో నివాళులర్పిస్తున్న మండల ప్రజాప్రతినిధులు, అధికారులు



గుండారంలో..

ధర్పల్లి అభివృద్ధికి ఎమ్మెల్యే కృషి

ధర్పల్లి: ధర్పల్లి మండల కేంద్రాన్ని కొత్త హంగులతో తీర్చిదిద్దడానికి ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ ఎంతో కృషి చేస్తున్నారని జెడ్పీటీసీ బాజిరెడ్డి జగన్ అన్నారు. మండల కేంద్రంలో గురువారం ఎంపీపీ కార్యాలయంలో బాజిరెడ్డి జగన్ మాట్లాడారు. ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ ఇచ్చిన హామీ మేరకు ధర్పల్లిలో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు కోసం రూ.6.5 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. త్వరలోనే ఈ పనులను చేపడతామన్నారు. అలాగే ధర్పల్లిలో 100 పడకల ఆస్పత్రితో పాటు, మినీ ట్యాంక్ బండ్ వద్ద పవర్ బోటును త్వరలోనే ఎమ్మెల్యే సహకారంతో ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఎంపీపీ సారికా, వైస్ ఎంపీపీ కల్లెడ నవీన్, సర్పంచ్ బాలరాజ్ ఉన్నారు.



మాట్లాడుతున్న జెడ్పీటీసీ బాజిరెడ్డి జగన్

హైమాస్ట్ లైట్ల ప్రారంభం

సిరికొండ: కుర్దుల్‌పేట్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లను ధర్పల్లి జెడ్పీటీసీ బాజిరెడ్డి జగన్ ప్రారంభించారు. వైస్ ఎంపీపీ రాజన్న, సర్పంచ్ గంగాధర్, ఎంపీటీసీ సతీష్, ఉపసర్పంచ్ భూమయ్య, ఆదిత్య పాల్గొన్నారు.

సమన్వయంతో ముందుకు సాగాలి

- సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ లతా కన్నీరాం

మోపాల్(నిజామాబాద్‌రూరల్): గ్రామాలు అభివృద్ధి చెందాలంటే అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో ముందుకు సాగాలని ఎంపీపీ లతా కన్నీరాం పేర్కొన్నారు. గురువారం మండలకేంద్రంలోని రైతువేదికలో మండల పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం ఎంపీపీ అధ్యక్షతన నిర్వహించారు. తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా తెలంగాణ తల్లి, ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి, 2 నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు. అనంతరం పౌరసరఫరాలు, రెవెన్యూ, విద్యుత్, ఫారెస్ట్, పశు సంవర్ధక శాఖ, మిషన్ భగీరథ, ఐకేపీ, పంచాయతీరాజ్, పంచాయతీ శాఖ, ఐసీడీఎస్, వ్యవసాయ, ఉపాధిహామీ, తదితర శాఖల అధికారులు నివేదికలను చదివి విన్పించారు. ఈసందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. ప్రభుత్వం అన్నివర్గాల సంక్షేమానికి కట్టుబడి ఉందని తెలిపారు. ముఖ్యంగా గ్రామాల్లో పల్లె ప్రగతి పనులు, హరితహారం, తదితర పనులు చేపడుతుందన్నారు. మన ఊరు మన బడి పనులతో పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తుందని పేర్కొన్నారు. కొత్తగా పట్టాపాస్ బుక్కులు పొందిన వారు రైతుబంధు కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మండలంలో కొత్తగా ఏడు గ్రామపంచాయతీల భవనాలకు రూ.20 లక్షల చొప్పున నిధులు మంజూరయ్యాయని, ప్రస్తుతం పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. ఎంపీడీవో లింగం, తహసీల్దార్ లత, ఎంపీవో ఇక్బాల్, సర్పంచులు, ఎంపీటీసీలు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీపీ లతా కన్నీరాం

మానసిక వికాసానికి సంగీతం అవసరం

నిజామాబాద్ సిటీ: మానసిక వికాసానికి, మనోల్లాసానికి, మంచి ఆరోగ్యానికి సంగీతం అవసరమని తెలుగు వెలుగు సమాఖ్య నిర్వాహకులు బి. చంద్రశేఖర్‌రావు పేర్కొన్నారు. గురువారం గాయత్రీనగర్‌లో స్వర సౌరభం సంగీత సంస్థ(నిజామాబాద్) ఆధ్వర్యంలో ప్రపంచ సంగీత దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సంగీత విభావరిలో స్వర సౌరభం అధ్యక్షుడు అయాచితం నాగరాజశర్మ త్యాగరాజు, అన్నమయ్య వంటి వాగ్గేయకారుల సంకీర్తనలు ఆలపించారు. ప్రముఖ సినీ లలిత గాయకుడు డాక్టర్ శేఖర్ వేముల ఏకవీర పద్యాలను, లలిత సంగీతాన్ని వినిపించారు. కవి, సభ సామ్రాట్ వీపీ చందన్‌రావు ఈ కార్యక్రమానికి వ్యాఖ్యానం చేశారు.



సంగీత దినోత్సవంలో పాల్గొన్న సభ్యులు

నవోదయకు విద్యార్థిని ఎంపిక



యజ్ఞ కృత్



భవ్యేశ్ కుమార్



కునాల్ మౌర్య



శ్రీప్రణతి

నిజామాబాద్‌అర్బన్: జవహర్ నవోదయ విద్యాలయానికి నిజామాబాద్ నగరంలోని ఐ–5 కోచింగ్ సెంటర్ నుంచి నలుగురు విద్యార్థులు ఎంపికయ్యారు. యజ్ఞకృత్, భవ్యేశ్ కుమార్, కునాల్ మౌర్య, శ్రీప్రణతిలు ఎంపికైనట్లు సెంటర్ డైరెక్టర్ రవివర్మ గురువారం తెలిపారు.

సిరికొండ నుంచి విద్యార్థిని..



శ్రీహితరెడ్డి

సిరికొండ: మండల కేంద్రంలోని ప్రతిభ హైస్కూల్‌లో చదువుతున్న నర్మల శ్రీహితరెడ్డి అనే విద్యార్థిని జవహర్ నవోదయ పాఠశాలకు ఎంపికై నట్లు ప్రిన్సిపాల్ సుంకం హరీష్ తెలిపారు. ఆరవ తరగతికి నిర్వహించిన ప్రవేశ పరీక్షలో ప్రతిభ కనబరిచి ఎంపికైనట్లు తెలిపారు. పాఠశాల విద్యార్థిని నవోదయకు ఎంపిక కావడం పట్ల చైర్మన్ సుంకం శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేశారు.

నాణ్యమైన వైద్య సేవలందించాలి

సిరికొండ: ప్రభుత్వాస్పత్రికి వచ్చే రోగులకు నాణ్యమైన వైద్య సేవలందించాలని ఎంపీపీ మాలావత్ సంగీత సూచించారు. మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సమావేశం గురువారం నిర్వహించారు. ఎంపీపీ మాట్లాడుతూ.. రోగులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. డిప్యూటీ డీఎంహెచ్‌వో తుకారం రాథోడ్, వైస్ ఎంపీపీ రాజన్న, మెడికల్ ఆఫీసర్ అరవింద్, నాయబ్ తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్, సీహెచ్‌వో అనంత్‌రావు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీపీ సంగీత

కాంగ్రెస్‌తోనే నగరాభివృద్ధి సాధ్యం



ఖలీల్‌వాడి: కాంగ్రెస్‌తోనే నగరాభివృద్ధి సాధ్యమని కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మేయర్ ధర్మపురి సంజయ్ అన్నారు. గురువారం నగరంలోని నాగారం రాజీవ్‌గృహకల్పలో కాలనీవాసులతో సమావేశమయ్యారు. కాలనీలో మౌలిక వసతులను కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా సంజయ్ మాట్లాడుతూ.. వచ్చే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రాజీవ్‌గృహకల్పను అభివృద్ధి చేస్తామన్నారు. కేసీఆర్ డబుల్‌బెడ్‌రూమ్‌లు ఇంత వరకు నగరంలో అందించలేదని విమర్శించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు లవంగ ప్రమోద్, సాగర్, హుస్సేన్ తదితరులు ఉన్నారు.

అమరుల త్యాగ ఫలమే రాష్ట్ర ఏర్పాటు

– నగర మేయర్ దండు నీతూ కిరణ్



నిజామాబాద్‌నాగారం: అమరుల త్యాగ ఫలంతోనే రాష్ట్ర ఏర్పాటు సాధ్యమైందని నిజామాబాద్ నగర మేయర్ దండు నీతూకిరణ్ తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని న్యూ అంబేడ్కర్ భవనంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మున్సిపల్ ప్రత్యేక సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేశ్ గుప్తా హాజరయ్యారు. ఈ సందర్భంగా అమరులకు నివాళులర్పించి రెండు నిముషాలు మౌనం పాటించి అమరుల సంస్మరణ తీర్మానం చేశారు. సమావేశంలో నుడా చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, కమిషనర్ చిత్ర మిశ్రా, అధికారులు, కార్పొరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

డిప్యూటేషన్ నిలిపివేత

నిజామాబాద్‌అర్బన్: బోధన్ నుంచి డైట్ కళాశాలకు ఇచ్చిన డిప్యూటేషన్‌ను నిలిపివేస్తున్నట్లు డీఈవో దుర్గాప్రసాద్ తెలిపారు. ఈ నెల 19న ఇచ్చిన డిప్యూటేషన్‌ను నిలిపివేసి బాధ్యులకు షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతున్న ఫోన్‌కాల్ ఘటనపై కూడా విచారణ చేపడుతున్నామన్నారు. అనంతరం తప్పు చేసిన వారిపై చర్యలు తీసుకుంటామన్నారు.

సమాచారం..

నేడు కాంగ్రెస్ పార్టీ సమావేశం

సిరికొండ: కాంగ్రెస్ పార్టీ మండల విస్తృత స్థాయి సమావేశం మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహిస్తున్నట్లు పార్టీ మండలాధ్యక్షుడు బాకారం రవి తెలిపారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్సీ భూపతిరెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షుడు తాహెర్‌బిన్ హుందాన్ వస్తున్నట్లు తెలిపారు. సమావేశానికి పార్టీ నాయకులు కార్యకర్తలు రావాలని ఆయన కోరారు.

గృహ లక్ష్మి పథకానికి రూ.10 లక్షలు ఇవ్వాలి



ఖలీల్‌వాడి: తెలంగాణ ప్రభుత్వం గృహ లక్ష్మి పథకం ద్వారా రూ.10 లక్షలు ఇవ్వాలని సీపీఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్ డిమాండ్ చేశారు. గురువారం సీపీఐ జిల్లా కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. సుధాకర్ మాట్లాడుతూ.. గృహ లక్ష్మి పథకం కింద ప్రతి నియోజకవర్గానికి 3 వేల ఇళ్లు, ఇంటికి రూ.3 లక్షలు మాత్రమే ఇస్తామనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. తెల్లరేషన్ కార్డు ఉన్న వారు మాత్రమే అర్హులని తెలపడం బాధాకరమన్నారు. ఇంటి నిర్మాణానికి సరిపోయే విధంగా ప్రభుత్వమే సిమెంటు, స్టీలు, ఇటుక, ఇతర సామగ్రి అందించాలన్నారు. అలాగే పెరిగిన ఇంటి నిర్మాణ వస్తువుల ధరలను దృష్టిలో పెట్టుకొని రూ.10 లక్షలు ఇస్తూ నాణ్యమైన పనులు చేపట్టే విధంగా జిల్లా కలెక్టర్ నేతృత్వంలో ప్రభుత్వ అధికారిని నియమించి నిర్మాణాలు చేపట్టాలన్నారు. సీపీఐ దక్షిణ మండల కార్యదర్శి రంజిత్ కుమార్, నాయకులు హనుమాండ్లు, రాధా కుమార్, ఆనంద్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో సమస్యలు పరిష్కరించండి

సుభాష్‌నగర్: ప్రభుత్వ పాఠశాలల్లో సమస్యలు పరిష్కరించాలని టీజీవీపీ జిల్లా అధ్యక్షుడు బొబ్బిలి కల్యాణ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం కలెక్టరేట్‌లో కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతును కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కల్యాణ్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు సకాలంలో పాఠ్యపుస్తకాలు, దుస్తులు అందడం లేదన్నారు. చాలా పాఠశాలల భవనాలు శిథిలావస్థకు చేరాయని, బెంచీలు, ఫ్యాన్లు, బ్లాక్ బోర్డులు లేవని కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ప్రయివేటు విద్యాసంస్థల్లో పుస్తకాలు, యూనిఫాంలు అమ్మే విషయాన్ని కలెక్టర్‌కు వివరించారు. నిబంధనలకు విరుద్ధంగా ప్రయివేటు పాఠశాలలు వ్యవహరిస్తున్నా.. విద్యాశాఖ అధికారులు స్పందించడంలేదన్నారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న పాఠశాలల గుర్తింపు రద్దు చేసి సీజ్ చేస్తామని కలెక్టర్ హామీనిచ్చారని పేర్కొన్నారు. నగర అధ్యక్షుడు అఖిల్, నాయకులు ప్రశాంత్, దేవేందర్, రాహుల్, తదితరులు పాల్గొన్నారు.



కలెక్టర్‌కు సమస్యను విన్నవిస్తున్న నాయకులు

బీజేపీ నాయకుల ఇంటింటి ప్రచారం



గడ్కోల్‌లో ప్రచారం చేస్తున్న బీజేపీ నాయకులు



సుద్దపల్లిలో అవగాహన కల్పిస్తున్న బీజేపీ నేతలు

సిరికొండ: మండల కేంద్రంతో పాటు గడ్కోల్, న్యావనంది, తాళ్లరామడుగు, మైలారం తదితర గ్రామాల్లో బీజేపీ నాయకులు ఇంటింటి ప్రచారం గురువారం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. కరపత్రాలను పంచిపెట్టారు. పార్టీ మండలాధ్యక్షుడు రాజేశ్వర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి రాజేశ్వర్, ఎస్సీ మోర్చా అధ్యక్షుడు శంకర్, బీజేవైఎం మండలాధ్యక్షుడు రంజిత్‌రెడ్డి, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

డిచ్‌పల్లి: ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో పేదల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ మండల అధ్యక్షుడు వై.వెంకటరమణ కోరారు. రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా గురువారం మహాజన సంపర్క్ అభియాన్.. కార్యక్రమంలో భాగంగా డిచ్‌పల్లి మండలంలోని అన్ని గ్రామాల్లో బీజేపీ నాయకులు ఇంటింటికి వెళ్లి కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. అలాగే తెలంగాణ రాష్ట్రంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వివరించారు. రాబోయే ఎన్నికల్లో బీజేపీని గెలిపించాలని కోరారు. మండల ప్రధాన కార్యదర్శి చంద్రకాంత్, యూత్ అధ్యక్షుడు సతీష్‌రెడ్డి, మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు చౌకి లక్ష్మణ్ పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌కు గురైన బాధితుడిని ఆదుకోవాలి

సిరికొండ: లైన్‌మన్ నిర్లక్ష్యంతో విద్యుత్ షాక్‌కు గురైన ప్రైవేటు ఎలక్ట్రీషియన్‌ను ఆదుకోవాలని జిల్లా గోసంగి సంఘం అధ్యక్షుడు మల్లెల సాయి చరణ్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని ఏఈ కార్యాలయం ఎదుట గోసంగి సంఘం ఆధ్వర్యంలో గురువారం ధర్నా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. సిరికొండ జీపీలో ప్రైవేటు ఎలక్ట్రీషియన్‌గా పని చేసే బాలకృష్ణను స్థానిక లైన్‌మన్ ఎల్‌సీ తీసుకోకుండానే స్తంభం ఎక్కించి మరమ్మతులు చేయించాడని, ఈ క్రమంలో ఆయనకు షాక్ కొట్టి తీవ్ర గాయాలయ్యాయని తెలిపారు. బాధితుడిని ఆదుకొని లైన్‌మన్‌ను సస్పెండ్ చేయాలన్నారు. ఏడీఈకి వినతి పత్రం అందచేశారు. ధర్నాలో గంగనర్సయ్య, భాస్కర్, ధర్మపురి, రాఘవులు తదితరులు పాల్గొన్నారు.



ఏడీఈకి వినతి పత్రం అందజేస్తున్న గోసంగి సంఘం నాయకులు

క్విజ్ కాంపిటీషన్‌పై సమావేశం

ఖలీల్‌వాడి: జూలై 2న జరిగే రాజీవ్ గాంధీ యూత్ క్విజ్ కాంపిటీషన్‌పై నిజామాబాద్ రూరల్ ఇన్‌చార్జి ఫక్రుద్దీన్‌తో నిజామాబాద్ రూరల్ కాంగ్రెస్ నేతలు జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ భవన్‌లో సమావేశం నిర్వహించారు. కాంపిటీషన్‌కు ఎక్కువ మంది యువకులు వచ్చేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ ఆర్ భూపతి రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షుడు తాహెర్‌బిన్ హుందాన్, టీపీసీసీ కార్యదర్శి నాగేశ్వర్‌రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ముప్ప గంగారెడ్డి, జిల్లా ఓబీసీ అధ్యక్షులు రాజనరేందర్ గౌడ్, డిచ్‌పల్లి కాంగ్రెస్ అధ్యక్షులు అమృతాపూర్ గంగాధర్, పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	60,700	వెండి (కిలో)	73,700
22 క్యారెట్స్	55,962	– నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్స్‌డ్	220
		లైవ్	180
స్కిన్‌లెస్	260	మటన్	800

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	40	60	క్యాప్సికం	40	60
బెండకాయ	25	50	గాజరుగడ్డ	30	50
బీరకాయ	40	60	పచ్చిమిర్చి	60	80
దొండకాయ	20	40	దోసకాయ	20	40
బీర్నీసుకాయ	100	130	ఆలుగడ్డ	15	30
కాకరకాయ	40	60	గోబిగడ్డ	15	30
వంకాయ	30	50	గోబిపువ్వు	40	60
పాలకూర	30	50	బీట్‌రూట్	30	50
మెంతికూర	70	90	గోరు చిక్కుడు	40	60
కొత్తిమీర	60	80	చిక్కుడుకాయ	50	70
పుదీనా	50	70			

– ఇందూరు

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	1920 హర్రర్ ఆఫ్ ది హార్ట్-10.50 1.30.10.15; భీమదేవరపల్లి బ్రాంచి -4.30; అశ్విన్స్ -7.30
స్క్రీన్-2	ఆదిపురుష్(తెలుగు) -10.30
స్క్రీన్-3	ఆది పురుష్(తెలుగు)- 12.40.3.50 .7.10.10.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	ఆదిపురుష్(తెలుగు) 3డీ - 11.15.3.00 6.45.10.30
స్క్రీన్-2	-ఆదిపురుష్(తెలుగు)3డీ -10.15 2.00 5.45 9.30
స్క్రీన్-3	భీమదేవరపల్లి బ్రాంచి (తెలుగు)- 11.10.7.10; 1920 హర్రర్ ఆఫ్ ది హార్ట్ (హిందీ)-2.05.10.05; ఎలిమేట్(ఇంగ్లీష్)2డీ -4.50
స్క్రీన్-4	కుట్ర(తెలుగు)-1.20; ది ఫ్లాష్(ఇంగ్లీష్)-3.45; భారీ తార ఘనా -(తెలుగు)-6.55; అశ్విన్స్(తెలుగు)-10.00
దేవి	అశ్విన్స్(తెలుగు)
నటరాజ్	1920 హర్రర్ ఆఫ్ ది హార్ట్(తెలుగు)
లలితామహల్	మను చరిత్ర
విజయ్	ఆది పురుష్ (తెలుగు)